క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా గురువారం 11కేవీ అల్కాపురి ఫీడర్ పరిధిలోని అల్కాపురి, స్నేహపురి కాలనీ, ఆర్.కే.పురం పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కే.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

బీటీ రోడ్డుకు రూ.15 కోట్ల నిధులు మంజూరు

మంత్రి సబితారెడ్డి



మహేశ్వరం: మండల పరిధిలోని మన్సాన్‌పల్లి-కోళ్లపడకల్ రోడ్డు వయా ఘట్టుపల్లి, ఆకన్‌పల్లి బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.15 కోట్ల 20లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రి స్థానికంగా మాట్లాడుతూ.. మహేశ్వరం, మన్సాన్‌పల్లి, ఘట్టుపల్లి, ఘట్టుపల్లి తండా, రామచంద్రగూడ, ఆకన్‌పల్లి, ఆకన్‌పల్లి తండాల.. ప్రజలు, రైతులకు కోళ్లపడకల్ రోడ్డుకు వెళ్లడానికి ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

రేపు అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

మహేశ్వరం: మండల పరిధిలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో బీఆర్.అంబేడ్కర్ 132వ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఉదయం 10 గంటలకు సామాజిక సమరసత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని బీజేపీ మండల అధ్యక్షుడు మాధవచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారత కార్యకారిణి సభ్యులు బాగయ్య, తెలంగాణ సామాజిక సమరసత అధ్యక్షుడు డా.వంశ తిలక్, తెలంగాణ సామాజిక సమరసత కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ హాజరవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు.

'ఇంటింటికి సీపీఐ'ని విజయవంతం చేయండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రవీంద్రాచారి, తదితరులు

మీర్‌పేట: ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందోజు రవీంద్రాచారి పిలుపునిచ్చారు. బుధవారం మీర్‌పేట లెనిన్‌నగర్‌లోని సీపీఐ మండల పార్టీ కార్యాలయంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రజల మధ్య మత కలహాలు, అధిక ధరలపై పార్టీ పిలుపు మేరకు నేరుగా ప్రజల్లోకి వెళ్లి వివరించి చైతన్య పరిచేందుకే ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజలంతా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అయోధ్య వెంకటరమణారెడ్డి, పిచ్చిరాజు, జాజుల అంజయ్య, ఎం.నరేందర్, జి.నరసింహ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీలో పనిచేస్తూ ఇటీవల మృతిచెందిన పారిశుద్ధ్య కార్మికురాలు జంతుక సుమతమ్మ కుటుంబానికి ఆమనగల్లు అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ ఆర్థికసాయం అందించారు. సుమతమ్మ కుటుంబ సభ్యులను బుధవారం మహేశ్ పరామర్శించారు. బియ్యం, నిత్యావసర సరుకులను అందించారు. స్థానిక నాయకులు కుమార్, మహేశ్, శివ, శ్రీను, మహేశ్, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో వసతుల కల్పనకు ప్రాధాన్యం

దిల్‌సుఖ్‌నగర్: డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఆర్‌కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధ ధీరజ్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్‌కేపురం డివిజన్‌లోని కాలనీలు, బస్తీలలో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డివిజన్‌లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారలతో చర్చించి వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డివజన్ పరిధిలోని కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

కమలం వర్సెస్ కారు

జల్‌పల్లి మున్సిపాలిటీలో బుధవారం రాజకీయ రగడ రాజుకుంది. ఎలాంటి అభివృద్ధి జరగడం లేదంటూ బీజేపీ నాయకులు మున్సిపల్ కార్యాలయం వేదికగా మంత్రి సబితారెడ్డిపై విమర్శలు చేయగా.. దీటుగా స్పందించిన బీఆర్ఎస్ శ్రేణులు.. నిర్మాణంలో ఉన్న రోడ్డు, వివిధ అభివృద్ధిపనులను చూపిస్తూ.. ఇది అభివృద్ధి కాదా అంటూ కౌంటర్ ఇచ్చారు. దీంతో ఇరుపార్టీ నేతల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది.

- జల్‌పల్లి మున్సిపాలిటీలో రాజకీయ రగడ
- అభివృద్ధి కార్యక్రమాలపై నిలదీసిన బీజేపీ
- దీటుగా స్పందించిన బీఆర్ఎస్ శ్రేణులు
- పోటాపోటీ కార్యక్రమాలతో పొలిటికల్ వార్





పహాడీషరీఫ్: జల్‌పల్లి అంబేడ్కర్ విగ్రహం నుంచి ముత్యాలమ్మ ఆలయం వరకు రూ.70 లక్షల వ్యయంతో సీసీ, బీటీరోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 90 శాతానికి పైగా పనులు పూర్తవగా.. గ్రామంలో కొద్ది దూరాన డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఆటంకం కలిగి సీసీ వేయలేదు. రోడ్డు పక్కనే ఉన్న అల్లం వెల్లుల్లి మిశ్రమం తయారీ కంపెనీ వ్యర్థాలతో నిత్యం డ్రైనేజీ పొంగుతున్న విషయమై చర్చ జరగడంతో.. మున్సిపాలిటీ అధికారులు జరిమానాకు సిద్ధమయ్యారు. దీంతో 30 పైప్‌లు ఇస్తామని సదరు సంస్థ యజమాని చెప్పి.. సగం మాత్రమే సమకూర్చారు. గ్రామంలోని శివ రామాంజనేయ స్వామి ఆలయం దిగువన ప్రైవేట్ వ్యక్తికి సంబంధించిన స్థలం నుంచి పైప్‌లైన్ వేసే క్రమంలో యజమాని నుంచి అభ్యంతరం ఎదురయింది. దీంతో ఆ పనులు ముందుకు సాగలేని పరిస్థితులు నెలకొనగా.. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేయిస్తామని ఈ సందర్భంగా అధికారులు పేర్కొంటున్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేయండి..

మున్సిపాలిటీ పరధిలోని పెండింగ్ పనుల విషయాన్ని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్.. ఆ పార్టీ కౌన్సిలర్లు యాదగిరి, ప్రశాంతి శ్రీధర్ గౌడ్, నాయకులతో కలిసి బుధవారం మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నా మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రధాని మోడీ ఫొటో పెట్టకపోవడం సరైంది కాదని హితవు పలికారు. ఫిరంగి నాలా కబ్జా, అక్రమంగా డోర్ నంబర్ల కేటాయింపులు కొనసాగుతున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని, మంత్రి సబితారెడ్డి సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆరోపించారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకనే..

కోట్లాది రూపాయలతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు రాజకీయ విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. జల్‌పల్లి గ్రామంలో రూ.70 లక్షలతో కొనసాగుతున్న బీటీరోడ్డు పనులను వైస్ చైర్మన్ ఫర్హానా నాజ్, కో–ఆప్షన్ సభ్యుడు కృష్ణారెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు జనార్దన్, సయ్యద్ యూసుఫ్ పటేల్, కొండల్ యాదవ్, షేక్ అఫ్జల్, మేరాజ్ ఖాన్ తదితరులు పరిశీలించి మాట్లాడారు. జల్‌పల్లి కమాన్ నుంచి కార్గో రోడ్డు వరకు రూ.2 కోట్లతో నూతన రోడ్డు నిర్మించడం జరిగిందని చెప్పారు. అంబేడ్కర్ విగ్రహం నుంచి ముత్యాలమ్మ ఆలయం వరకు రూ.70లక్షలతో, ఆలయం నుంచి శ్రీరాం కాలనీ వరకు రూ.1.30 కోట్లతో రోడ్డు పనులు చేశామని తెలిపారు. ఇక మధుబన్ కాలనీకి వెళ్లే రూట్‌లో రూ.50 లక్షలతో సీసీ వేసిన విషయాన్ని గుర్తుచేశారు. జల్‌పల్లి అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న మంత్రి సబితారెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మీర్‌పేట: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీర్‌పేట కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతిచారి సూచించారు. బుధవారం డివిజన్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కంటి పరీక్షలు చేసుకుని, కళ్లద్దాలు అవసరమైన వారికి త్వరితగతిన అద్దాలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, మీర్‌పేట బీజేపీ అధ్యక్షులు నర్సింహ, కోఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్యగౌడ్, కార్పొరేటర్లు కీసర హరినాథ్‌రెడ్డి, ఏ.భీంరాజ్, డా.విశాల్, పీహెచ్ఎస్ రేణుక, సిబ్బంది అజయ్‌కుమార్, బాలమణి పాల్గొన్నారు.



కంటి అద్దాలను అందజేస్తున్న కార్పొరేటర్ భిక్షపతిచారి

సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయండి



వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి

మీర్‌పేట: సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాలని మీర్‌పేట కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ ముత్తంగి కరుణానిధి బుధవారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడుతూ.. గత సంవత్సరం మే నెలలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా మళ్లీ ఇప్పటివరకు సమావేశం నిర్వహించకపోవడం దారుణమన్నారు. డివిజన్లలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

పెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయండి..

లెనిన్‌నగర్‌లో ఆసరా పెన్షన్ లబ్ధిదారులు చాలా మంది ఉన్నారని.. పెన్షన్ కోసం ప్రతీనెలా మీర్‌పేటకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని.. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని లెనిన్‌నగర్ ప్రాంతంలో పెన్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు శ్రవణ్‌కుమార్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంద్రావత్ రవినాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

జెడ్పీ నుంచి అధిక నిధులు తీసుకొచ్చా

జెడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు: మండలాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని జెడ్పీటీసీ సభ్యుడు బొక్క జంగారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 10వ వార్డులో రూ.10 లక్షల జెడ్పీ నిధులతో చేపట్టిన సీసీ రహదారి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ నుంచి అత్యధికంగా నిధులు తీసుకొచ్చి మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని చెప్పారు. మంత్రి సబితారెడ్డి, చైర్‌పర్సన్ అనితారెడ్డి సహకారంతో అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, సర్పంచ్ ఎస్.శమంకమణి, ఎంపీటీసీ ఎస్.రాజశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఎ.వెంకటయ్య, వార్డు సభ్యులు పూజిత కార్తీక్, నాయకులు గుండ్ర సుధాకర్‌రెడ్డి, ప్రశాంత్‌చారి, దీక్షిత్‌రెడ్డి, వెంకటేష్, జైపాల్ రెడ్డి, ఎండీ ముఖీమ్, ఏఈ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.



కందుకూరులో సీసీ రహదారి నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ తదితరులు

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్

పహాడీషరీఫ్: అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని రక్షించేందుకు పోలీస్ సిబ్బంది సీపీఆర్‌పై అవగాహన పొందాలని పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ సూచించారు. కామినేని ఆస్పత్రికి చెందిన వైద్యుల బృందం పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సీపీఆర్, ఇతర ప్రాథమిక చికిత్సలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. కరోనా అనంతరం చాలామంది హఠాన్మరణాలకు గురవుతున్నారు. గుండెపోటు వచ్చినప్పుడు సకాలంలో సీపీఆర్ చేసినట్లయితే ప్రాణాలతో బయటపడే అవకాశం ఉంటుందన్నారు. అలా ప్రాణాలు నిలిపిన ఘటనలు ఇటీవలే ఎన్నో చూశామన్నారు. తమ స్టేషన్ సిబ్బంది కూడా పూర్తిగా అవగాహన పొందేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటయ్య, అజయ్, నయీముద్దీన్, రమేష్ నాయక్, మధుసూదన్, భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనలో విఫలం: సామ

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాలలో ప్రజలు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వసతులు కల్పించి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. సుభాష్‌చంద్రబోస్ కాలనీలో నిర్వహించిన బీజేపీ బూత్ స్వశక్తికరణ అభియాన్‌లో భాగంగా కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన తెలుసుకున్నారు. నేతలు నాగన్న, సత్యపాల్‌సింగ్, దామోదర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, రాజేందర్, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదంగా.. వైకుంఠధామం

- చుట్టూ పచ్చని చెట్లు, గార్డెనింగ్
- ప్రత్యేక స్నానాల గదులు, బోరు సౌకర్యం



బాలాపూర్ హిందూ శ్మశానవాటిక



శ్మశానవాటికలోని చెట్లు, గార్డెనింగ్

బడంగ్‌పేట్: బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని బాలాపూర్ 17వ డివిజన్‌లోని వైకుంఠధామాన్ని అన్ని హంగులతో నిర్మిస్తున్నారు. మృతుడి/మృతురాలి బంధువులు అంత్యక్రియల్లో పాల్గొన్నప్పుడు శ్మశానంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. నీటికి ఇబ్బందులు కలుగకుండా బోరు వేయించారు. అలాగే ఆడ, మగవారు వేర్వేరుగా స్నానాలు ఆచరించేందుకు స్నానాల గదులు నిర్మించారు. నల్లాలు ఏర్పాటు చేశారు. రెండు దింపుడు కళ్లాలు ఏర్పాటు చేశారు. బొక్కలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్‌రూంను అలాగే కాటికాపరుల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. అంతిమ సంస్కారాలు తిలకించేందుకు 20 అడుగుల ఎత్తులో పెద్ద మండపాన్ని నిర్మించారు. సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. వైకుంఠధామంలో కానుగ, వేప, గన్నేరు. సిలికేశ్వరం, పచ్చగన్నేరు, పలు రకాల నీడనిచ్చే మొక్కలు నాటగా అవి చెట్లుగా పెరిగాయి. పరిశుభ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వైకుంఠధామం ప్రవేశంలో పచ్చని గడ్డితో స్వాగతం పలికేలా రూపొందించారు. నంది వాహనాన్ని ఏర్పాటు చేశారు. వా రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించ నున్నారు. వైకుంఠధామాలను అభివృద్ధి చేస్తున్న నాయకులకు స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు.

దాతలు ముందుకురావాలి



చివరి మజిలీ ప్రశాంతంగా ఉండాలని వైకుంఠధామాలను పచ్చదనంతో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాము. సొంత ఖర్చుతో పాటు దాతల సహకారం తీసుకుని శ్మశానంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ముఖ్యంగా గార్డెనింగ్‌తో పాటు వేల మొక్కలను ఏఆర్‌సీఐ నుంచి హిందూ శ్మశానవాటిక వరకు నాటి నీరుపోసి సంరక్షిస్తున్నాము. ఇప్పుడు అవి చెట్లుగా పెరిగి చల్లని నీడను ఇస్తున్నాయి.

– వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్, బాలాపూర్

కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా డీసీసీబీ

చైర్మన్ మనోహర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: డీసీసీబీ టర్నోవర్‌ను రూ.1600 కోట్లకు పెంచినట్లు చైర్మన్ బియ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నంలో బుధవారం ఆయన ఆయన మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం బ్యాంకు చైర్మన్‌గా తాను పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు ఉన్న రూ800 కోట్ల టర్నోవర్‌ను నేడు రూ.1600 కోట్లకు తీసుకువచ్చినట్లు చెప్పారు. సుమారు రూ.1100 కోట్ల రుణాలను అందజేసినట్లు తెలిపారు. అన్ని సహకార సంఘాల పరిధిలో నాబార్డ్ సహకారంతో గోదాంల నిర్మాణాలను చేపట్టామని, 80 శాతం గ్రౌండింగ్ జరిగినట్లు చెప్పారు. కర్షక మిత్ర, హౌసింగ్, మార్టిగేజ్, ఎడ్యుకేషన్ లోన్స్‌ను అందజేస్తున్నామన్నారు. ఎడ్యుకేషన్ లోన్ 10 నుంచి 25 లక్షలు, హౌసింగ్ లోన్ పది లక్షల నుంచి 75 లక్షలు, మార్టిగేజ్ లోన్ 50 లక్షల వరకు ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అన్ని సహకార సంఘాల షేర్స్‌పై 6 శాతం డివిడెంట్ ఇచ్చినట్లు తెలిపారు. కార్పొరేట్ బ్యాంకుల ధీటూగా డీసీసీబీని తీర్చిదిద్దినట్లు చెప్పారు. కంప్యూటరైజేషన్‌తోపాటు ఆధునాతన టెక్నాలజీతో బ్యాంకు ఖాతాదారులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. డీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని మనోహర్‌రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

వారం రోజుల గడువు ఇస్తున్నాం

- రోడ్డుకిరువైపులా అక్రమ కట్టడాలను, తోపుడు బండ్లను తొలగించాలి
- చిరువ్యాపారులకు ట్రాఫిక్ సీఐ మహేష్ ఆదేశం

తుక్కుగూడ: తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశైలం జాతీయ రహదారి వెడల్పుకు స్థానిక వ్యాపారులు సహకరించాలని వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ మహేష్ సూచించారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో వ్యాపారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డుకు ఇరువైపులా చిరువ్యాపారులు ఏర్పాటు చేసుకున్న టీస్టాలు, తోపుడు బండ్లు వల్లన జాతీయ రహదారిపై నిత్యం ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమై ప్రమాదాలు జరుగుతునయన్నారు. వ్యాపారులు తమ షాపుల ముందు ఉన్న షెడ్లు, ఇతర వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా తీసివేయాలన్నారు. ఇందుకు గాను వారం రోజుల గడువు ఇస్తున్నామన్నారు. చిరు వ్యాపారులు రోడ్డుపై కాకుండా మార్కెట్‌లో ఉన్న స్థలంలో తమ వ్యాపారులను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్, ఎస్ఐ అజయ్, కౌన్సిలర్లు, మున్సిపల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయండి



కడ్తాల్: వినతిపత్రం అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

ఎంపీపీ, జెడ్పీటీసీకి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వినతి

కడ్తాల్: విధుల్లో చేరి 4 సంవత్సరాలు పూర్తయినా నేటికి ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయలేదని.. వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కమ్లిమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్‌ను కలిసి వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ నియామకం జరిగి నేటికి 4 సంవత్సరాలు పూర్తి కావడం జరిగిందని.. ఇంతవరకు ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ప్రస్తుతం ఉన్న వారిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించే విధంగా చూడాలని ఎంపీపీ, జెడ్పీటీసీని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ మధుసూదనాచారి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

హయత్‌నగర్: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధతో కలిసి పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. బ్రాహ్మణపల్లిలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో సీసీరోడ్డు, అంతర్గత డ్రైనేజీ, మునగనూరు 15వ వార్డులో సీసీ రోడ్డు, అంతర్గత డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తంగా రూ.కోటి 88 లక్షల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత, మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, కౌన్సిలర్లు కొంద్రు మల్లేష్, తాళ్లపల్లి సంగీత, వేముల స్వాతి, బ్యాంకు డైరక్టర్ స్వప్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మంచాల: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ అన్నారు. మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారు. మారుమూల గ్రామాలకు సైతం రోడ్డు, రవాణ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనేక పరిశ్రమలను తీసుకొని రావడం జరిగిందన్నారు. ఇవన్నీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి వల్లే సాధ్యమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి సర్పంచ్ వినోద, వార్డు సభ్యులు ఐలేశ్, స్వప్న, కరుణాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బహదూర్, నాయకులు ప్రభాకర్, మంజుల, పరమేష్, వాసవి తదితరులు పాల్గొన్నారు.



హయత్‌నగర్: అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

ప్రధానమంత్రి బీమా యోజనలో చేర్పించాలి

అధికారులతో ఎంపీడీఓ సమీక్ష

ఆమనగల్లు: సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాడ్గుల ఎంపీడీఓ రాఘవులు కోరారు. మాడ్గుల మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో అధికారులతో బుధవారం వివిధ పథకాలపై ఎంపీడీఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన పథకాల గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి గ్రామ పంచాయితీ నుంచి దాదాపు 100 మందికి బీమా యోజన చేయించాలని ఆయన కోరారు. గ్రామాల్లో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను సకాలంలో పూర్తిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌బీఐ మేనేజర్ సుధీర్, ఎంపీఓ వేగన్న, ఈజీఎస్ ఏపీఓ నర్సింగ్, ఏపీఎం నర్సింహ, వివిద గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాఘవులు